
# మనసూ మనిషీ

పాలెపు బుచ్చిరాజు




"మనిషికి మనసే తీరని శిక్ష
దేవుడిలా తీర్చుకున్నాడు కక్ష"
అన్నాడు మనసు కవి.

మనసు లాంటి చిత్రమైన వస్తువు సృష్టిలో మరేదీ లేదు. అది వొకప్పుడు అనంతసాగరమల్లే గంభీరమైతే, మరొకప్పుడు కల్లు తాగిన కోతిలా కుప్పిగంతులేస్తుంది. దానికేం కావాలో దానికే తెలియని అస్తవ్యస్తపరిస్థితిలో కొట్టుమిట్టాడుతుంది వొక్కొక్కప్పుడు. మరోసారి వద్దని వారించిన వస్తువే కావాలని మారాం చేస్తుంది, చంటి పిల్లాడిలా. అరచేతిలో వైకుంఠాన్ని కాదని కాలరాస్తుంది యింకోసారి! మనసంటే మాటలా మరి?

000

కాంతారావు మనసూ అలాంటిదే! ఇవ్వాళో రేపో నలభయ్యోపడిలో ప్రవేశించబోయే కాంతారావు వివాహితుడు. భార్య సుగుణ. ఇద్దరు పాపలున్నారు. బ్యాంకులో వుద్యోగం. అన్నీ బాగున్న కాంతారావు మనసులో అసంతృప్తి లాంటిదేదో చోటు చేసుకుంది. 'జీవితానికి అర్థం యింతేనా?' అని. నలభయ్యేళ్ల వయసులో 'నాటీ'గా ప్రవర్తించాలనిపిస్తోంది. మనసూ, వాతావరణమూ అతన్ని బందీ చేసి ఆడించాయి. అప్పుడు జరిగిందీ సంఘటన!

పక్కింట్లో వున్న బెంగాలీ కొలీగ్ కూతురు

సుధేష్ణ యింటర్‌సైన్స్ తెలుగు మీడియంలో చదువుతోంది. వాళ్లతో వీరి కుటుంబానికున్న పరిచయాన్ని పురస్కరించుకుని, ఆమె తల్లి మైథిలి "కాస్త సైన్సు చెప్పండి అన్నయ్యగారూ!"అని కాంతారావును కోరింది. అందుకు కాంతారావూ ఆనందంగా అంగీకరించాడు.


సుధేష్ణ కూడా "మామయ్యా! అత్తయ్యా!"అంటూ తమ యింట్లో అరమరికలు లేకుండా తిరుగుతూవుంటుంది. అందువల్ల దానిలో అనర్థమేమీ గోచరించలేదు కాంతారావు భార్య సుగుణకు. రెండు నెల్లుగా రోజూ రాత్రులు సైన్సు పాఠాలు చెప్తున్నాడు కాంతారావు సుధేష్ణకు. ఆమె కూడా యెంతో వుత్సాహంతో యెంత రాత్రయినా సరకు చేయకుండా పట్టుదలగా నేర్చుకుంటోంది.

రాను రాను అర్ధరాత్రి వరకూ తనతో వొంటరిగా వుండి బాగా సన్నిహితమైన సుధేష్ణలో అందాలు చూడసాగాడు కాంతారావు. సుధేష్ణ కళ్ల జోడు వెనుక పెద్ద కళ్లు అతన్ని ఆకర్షించసాగాయి. ఆ జవ్వని పచ్చని శరీరం, ఆమె చూపుల్లోని అమాయకత్వం, అతనిలో కోరికల్ని రేకెత్తించాయి. ఆమె 'లో నెక్' డ్రెస్సు లోంచి తెల్లని వక్షోజాలు అంత కంటే తెల్లని బ్రాలో బంధితమై, పైకురికి వచ్చేయాలని చేసే ప్రయత్నాలు ట్యూబు లైటు వెలుతురులో అతనికి స్పష్టం కాసాగాయి. ఉరకలు వేసే భావాలను పగ్గాలు వేసి పట్టలేకపోతున్నాడు. కాముడి వాడి తూపులు హృదయాన్ని క్షోభ పెట్టసాగాయి. క్రమేణా విడమరిచి చెప్పే నెపంతో ఆమెకు భౌతికంగా బాగా చేరువయ్యాడు. కొన్నాళ్లకు ఆమె పట్ల ఆకర్షణ ప్రముఖమై, చదువొక సాకయింది.

ఓ నాటి అర్ధరాత్రి న్యూటన్స్ సెకెండ్ లా నేర్పుతూ సుధేష్ణ భుజం మీద చేయి వేసి, ఆమె యవ్వనపు పొంగుల అందాలను కాంతారావు చూసి ఆనందిస్తున్న సమయంలో, యిదే అదనని పూలబాణాలను వదిలాడు మన్మథుడు. పెరట్లో జామి చెట్టు మీద కీరకాంత పలికింది. అదే క్షణంలో అక్కడి తీగల్లో విద్యుత్తు ప్రవహించడం ఆగిపోయి, అది కాంతారావు గుండెల్లో ప్రవహించసాగింది. చీకట్లో వేడెక్కిన హృదయంతో కాంతారావు చేతులు వాటి పని అవి చేసుకుపోసాగాయి.

కొంచెం ముందుకు వంగిన అతని ముఖం మీద ఆమె వేడి నిశ్వాసాల దాడి!

వణుకుతున్న ఆమె పెదవులపై అతని పెదవుల దాడి!




గాఢమైన కౌగిలింతలో అంగాంగపరిష్వంగం!

"ఉం...! ఉం హుం... మా...వా..." అని భయంతో సుధేష్ణ ఏకాక్షరప్రయోగం...!

ఇంతలో తన పని ముగిసిందన్నట్లుగా మన్మథుడు అంతర్ధానమయ్యాడు. చెట్టు మీది చిలక యెగిరిపోయింది. విద్యుత్తు తిరిగి తీగల్లో ప్రవహించసాగింది.

వెలుతురులో కాంతారావు యెదుట ఆపాదమస్తకమూ కంపించిపోతూ తలొంచుకు నిలబడిన సుధేష్ణ, కళ్ల జోడు సర్దుకుంటూ, తలుపు తీసుకుని వాళ్లింట్లోకి దౌడు తీసింది.

అప్పటికి మామూలు మనిషయిన కాంతారావు చాలా సిగ్గు పడిపోయాడు. 'ఇలా యెందుకు జరిగింది? నేనింతటి కామాంధుడినెలా అయ్యాను?' అని చాలా విచారించాడు. 'సుధేష్ణ యింటికెళ్లి తన తల్లిదండ్రులకీ విషయం చెప్తే? ఎంతటి అవమానం! దాని పర్యవసానం తుఫానే! అందుకు సందేహం లేదు!'-యిలా ఆలోచిస్తూ తెల్లారి చెలరేగే ఝంఝామారుతం కోసం యెదురుచూస్తూ ఆ మిగిలిన రాత్రి జాగరణ చేశాడు కాంతారావు.

తెల్లారింది. కానీ తుఫాను రాలేదు. భౌగోళిక వాతావరణసూచనల లాగే తుఫానుకు తగిన కారణం వున్నా అది రాలేదు. కానీ వొకటి మాత్రం జరిగింది.

ఆ రోజు తర్వాత సుధేష్ణ చదువుకు రాలేదు. పరీక్షలై, ఫలితాలొచ్చాక పాసైన సుధేష్ణ బెంగాలీ స్వీట్లు మాత్రం తీసుకొచ్చి యిచ్చింది.

000

ఇది జరిగి పదేళ్లకు పైగా అయింది. ఆ నాటికీనాడు, యీ సాయంత్రం మళ్లీ సుధేష్ణ కలకత్తాలో కె.సి.దాస్ రసగుల్లాల దుకాణంలో కలిసింది కాంతారావును.

"హల్లో! మామయ్యా! నువ్విక్కడికెలా వచ్చావు? ఎప్పుడొచ్చావు?" అని కళ్లింత పెద్దవి చేసుకుని నవ్వుతూ పలకరించింది. పక్కనే మూడేళ్ల బాబు వున్నాడు. వాడిని చూపించి "వీడు నా కొడుకు సిద్ధార్థ" అని చెప్పింది.

"నేనిక్కడ వొక సెమినార్‌కు వచ్చాను. నువ్వు యిక్కడున్నావా? అంతా బాగున్నారా? పెళ్లెప్పుడయింది?" అని కాంతారావు ఆప్యాయంగా పలకరించాడు.

"మేమిక్కడే వుంటున్నాం మామయ్యా! నేను వొక తెలుగు అబ్బాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాను. ఆయన వో ప్రయివేట్ కంపెనీలో సేల్స్ మేనేజర్. ఇంటికి వెళ్దాం, రా!" అంది సుధేష్ణ. అభ్యంతరం చెప్పబోయిన కాంతారావును వారించి టాక్సీలో యింటికి తీసుకెళ్లింది.

కాంతారావు యెంతో గిల్టీగా ఫీలవుతున్నాడు. 'ఈ నాడు పద్మంలా వికసించిన ఈ ప్రౌఢనా నేను ముగ్ధగా మొగ్గలోనే తుంచబోయింది?' అని మథనపడుతున్నాడు. 'సుధేష్ణ నిజంగానే అన్నీ మరిచిపోయిందా? అది సాధ్యమా? ఏమీ జరగనట్టు ఆమె యిలా యెలా ప్రవర్తించగలుగుతోంది?' ఇలా పరిపరివిధాల ఆలోచిస్తున్నాడు.

ఫ్లాట్ తాళం తీసి "రా మామయ్యా!" అని లోపలికి ఆహ్వానించిన సుధేష్ణను "మీ ఆయన లేరా?"అని అడిగాడు కాంతారావు.

అప్పటికే బాగా చీకటి పడింది.

"ఊరెళ్లారు మామయ్యా! ఆయన సేల్స్‌లో కదా! నెలలో ఎక్కువ రోజులు టూరులోనే

## గట్టిపోటీ

"తమిళంలో నేను ఇప్పుడు నెంబర్ ఒన్ పొజిషన్‌లో ఉన్నాను...మీకు తెలీదేమో" అంటున్న రోజాకి ఇప్పుడక్కడ సిమ్రాన్ గట్టిపోటీగా తయారైంది. యువ హీరోలు అజిత్, ప్రశాంత్, విజయ్‌లతో సిమ్రాన్ ఎక్కువసినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడక్కడ నిర్మాణంలో ఉన్న పది సినిమాల్లో అయిదు సినిమాలకు సిమ్రాన్ హీరోయిన్. తమ సినిమాల్లో సిమ్రాన్ ఉంటేచాలు... హీరో ఎవరనికూడా చూడకుండా బయ్యర్స్ ఎగబడి కొనేస్తున్నారని తమిళనిర్మాతలు చెబుతున్నారు. తమిళంలో చాలా బిజీగా ఉండడం వల్లే తెలుగులో నటించలేకపోతున్నానంటోంది సిమ్రాన్. ఇప్పట్లో ఆమెని తమిళనిర్మాతలు వదిలే అవకాశం లేనట్లే. ఇప్పుడేమంటావ్, రోజా?

-ఎల్.

వుంటారు. నువ్వు స్నానం చేసి కొంచెం సేప రెస్టు తీసుకో. నేను క్షణంలో వంట చేస్తాను. నువ్వేం తొందర పడిపోకు. రేపు వుదయమే వెళ్లవు గానిలే!" అని బాత్‌రూమూ, గెస్ట్ రూమూ చూపించింది.

స్నానం చేసి వచ్చి సుధేష్ణ యిచ్చిన తెల్లటి బట్టలు కట్టుకుని సోఫాలో కూర్చున్నాడు కాంతారావు. కూర్చున్నాడే గాని, సుధేష్ణ గురించి ఆలోచిస్తూ, ఆమెను గమనిస్తూనేవున్నాడు. ఆమె చకచక వంట చేయడం, అల్లరి చేసే పిల్లవాడికి గ్లాసుతో పాలిచ్చి సముదాయించి, పడుకోబెట్టడం, స్నానం చేసి శుభ్రవస్త్రధారిణి అయిరావడం.... 'ఎన్ని బాధ్యతలు స్త్రీకి! ఎంతలో బాలిక నుంచి స్త్రీగా మారి ఈ పాత్రలన్నీ పోషిస్తోంది సుధేష్ణ! మగాడిదేముంది? వాడొట్టి డబ్బు సంపాదించే యంత్రం మాత్రమే కదా! ఈ జీవితనాటక రంగంలో బహుళపాత్రధారిణి గృహిణే గదా!' ఇలా సాగుతూంది అతని ఆలోచనాస్రవంతి.

"మామయ్యా! చాలా ఆలస్యమైంది. ఇక భోంచేద్దామా?" అన్న సుధేష్ణ పలకరింపుతో యిహలోకంలోకి వచ్చాడు కాంతారావు. వాచీ చూసుకుని "అప్పుడే తొమ్మిదయిందా?" అంటూ డైనింగ్ టేబులు వైపు నడిచాడు.

భోజనం దగ్గర కొసరి కొసరి వడ్డించింది సుధేష్ణ. పూర్తి తెలుగు వంట చేసింది. "ఈ పులుసు చెయ్యడం అత్తయ్యే నేర్పింది నాకు" అని ముక్కల పులుసు వేసింది.

"అన్ని విషయాలూ నీకు అంత బాగా జ్ఞాపకం వున్నాయా?" అడిగాడు కాంతారావు.

"మరిచిపోడానికి చంటి పిల్లను కానుగా మామయ్యా?" అంది పెరుగు పోస్తూ.

ఒక్కసారిగా కొరబోయింది కాంతారావుకు. నెత్తి మీద చేత్తో కొట్టి చేతికి మంచినీళ్లిచ్చి



"అత్తయ్య తల్చుకుంటోంది" అంది నవ్వుతూ.

గెస్టు రూములో తెల్లటి దుప్పటి, పక్కా వేసి కాంతారావును పడుకోమని పక్కనే కూర్చుని చాలాసేపు కబుర్లు చెప్పింది. భర్త మంచివాడేనుట. తననుచాలా ప్రేమగా చూస్తాడు. కాని ఈ వివాహం కారణంగా తలిదండ్రులకు దూరమైంది. వారికిష్టం లేదు.

సుధేష్ణను పరిశీలనగా చూశాడు కాంతారావు. ఆమె దేహం పూర్వంలాగే పసిమిఛాయతో మిసమిసలాడుతోంది. తన దగ్గరున్న చేరికతో ఫ్యాను గాలికి తొలగిన పైట సైతం సవరించుకోకపోవడంతో, పసిడిభాండాల్లాంటి ఆమె పయోధరాలు బయల్పడి, ప్రవరుణ్నీ కూడా చలింపజేసేవిగా వున్నాయి. ఒకప్పటి నాజూకైన శరీరం యిప్పుడు వొక కాన్పుతో నిగ్గుదేరింది. "సుధేష్ణ కొంచెం వొళ్లు చేసింది" అనుకున్నాడు కాంతారావు.

పరధ్యానంగా తన మాటలు వింటున్న కాంతారావు ధోరణి కనిపెట్టి "ఇంక పడుకో మామయ్యా! చాలా రాత్రయ్యింది" అని నైట్ లైట్ వేసి తన బెడ్ రూములోకి వెళ్లిపోయింది సుధేష్ణ.

000

ఒక రాత్రి సమయంలో అలికిడికి మెలకువ వచ్చింది కాంతారావుకు. కళ్లు తెరిచి చూశాడు. ఎదురుగా నైట్ లైట్ ఎర్రని కాంతిలో యించుమించు నగ్నంగా సుధేష్ణ తన పైకి వస్తోంది. విరబోసిన జుట్టు, గుండ్రని ముఖం, చక్రాల్లాంటి కళ్లతో ఆమె అపరకాళికలా వుంది. తన రెండు భుజాలనూ రెండు చేతుల్తో పట్టుకుని ప్రాధేయపడుతోంది-"మామయ్యా! ఆ నాడు నేను అమ్మానాన్నల చాటు అబలను. అభమూ శుభమూ తెలియని అమాయకురాల్ని. భయం తప్ప మరేమీ తెలియనిదాన్ని. అప్పుడు నేను పారిపోయి నీ మనసును కష్టపెట్టాను. ఇప్పుడు నేను స్వతంత్రురాలిని. నన్ను నేను రక్షించుకోగలను. సందేహించక నీ కోరిక తీర్చుకో!" అని తమకంతో కౌగిలించుకుంది.

ఆ సమయంలో కాంతారావు మనసులో యే విధమైన కామవికారమూ పుట్టలేదు. చిన్నప్పుడు జోల పాడుతూ, తన గుండెల మీద పడుకోబెట్టుకున్న తన కూతురు కనిపించింది సుధేష్ణలో. ఆమె పాపిట్లోని సిందూరాన్ని మృదువుగా తన కుడి చేత్తో తడిమి, నుదుటి మీద ముద్దు పెట్టుకున్నాడు. రెండు చేతులతోనూ ఆమె తలనెత్తి పట్టుకుని "పిచ్చిపిల్లా! ఏమిటిది? లే!" అని లేవదీసి పక్కన కూర్చోబెట్టాడు.

సిగ్గుతో తల వంచుకుంది సుధేష్ణ.

నెమ్మదిగా కుదుటబడిన వారి మనసుల్లా, తెల్లగా తెల్లవారింది.

"వెళ్లొస్తా!" అని చెప్పిన కాంతారావుకు వీడ్కోలు చెబుతూ, "దయుంచు మామయ్యా! మళ్లీ వొక సారి రా!" అంది సుధేష్ణ.

"తప్పకుండా. ఈ సారి అత్తయ్యను కూడా తీసుకొస్తాను" అంటూ టాక్సీ యెక్కాడు కాంతారావు. ■